ప్రజాశక్తి

బుధవారం 13 సెప్టెంబర్ 2023 | 5 | విజయనగరం

యువత సేవాస్ఫూర్తి ప్రశంసనీయం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

యువత సేవా కార్యక్రమాలతో సమాజం పట్ల తమవంతు బాధ్యతను నిర్వర్తించడం అభినందనీయమని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.ఈశ్వర్ కౌశిక్ అన్నారు. స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో మంగళవారం పైడిమాంబ యూత్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజానికి ఉపయోగపడుతూనే.. మరోవైపు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని జీవితంలో బాగా స్థిరపడాలని సూచించారు. చిన్న వయసులోనే సేవా సంస్థను ఏర్పాటు చేసి.. అనాథలకు అన్నదానం, వైద్య, రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, మహిళల అక్రమ రవాణాపై చైతన్యం చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ ఫౌండర్ ప్రవల్లికను అభినందించారు. లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ గురజాడ, ఆదిభట్ల, గిడుగు వంటి వారి చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

ముస్తాబవుతున్న మెడికల్ కళాశాల

- ఇక్కడి నుంచే విజయనగరం సహా ఐదు కళాశాలలు ప్రారంభం
- సిఎం బహిరంగ సభ లేనట్టే!
- లెక్చర్ హాల్‌లో విద్యార్థులతో ముఖాముఖి
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అనుమతి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ముమ్మరంగా సాగుతున్న మెడికల్ కళాశాల పనులు

ఈనెల 15న ప్రారంభ ముహర్తం ఖరారు కావడంతో మెడికల్ కళాశాల ముస్తాబవుతోంది. అడ్మినిస్ట్రేటివ్ విభాగంతోపాటు ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం బోధనకు అవసరమైన అన్ని గదులనూ ఇప్పటికే సిద్ధం చేశారు. అధునాతన మౌలిక సదుపాయాలతోపాటు తరగతులకు అవసరమైన ఫర్నీచర్ కొద్దిరోజుల క్రితమే అమర్చారు. భవన సముదాయానికి ప్రస్తుతం తుదిమెరుగులు దిద్దుతున్నారు. కొద్దిరోజులుగా రాత్రి పగలు అనే తేడా లేకుండా పనులు జరుగుతున్నాయి. నెల రోజుల క్రితమే కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ సర్వజన ఆసుపత్రి నుంచి మెడికల్ కళాశాలలోకి మారిన విషయం విధితమే. షెడ్యూల్ ప్రకారం ఇప్పటికే మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థుల కౌన్సిలింగ్ ముగిసింది. తరగతులు కూడా ఇటీవల ప్రారంభమయ్యాయి. ఈనేపథ్యంలో భవన సముదాయాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 15న రానున్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభ హడావుడి లేదని సమాచారం. ఆ రోజు విశాఖ నుంచి హెలీక్యాప్టర్‌లో జెఎన్‌టియు ఇంజినీరింగ్ యూనివర్శిటీకి సమీపంలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో మెడికల్ కాలేజీకి చేరుకుని భవన సముదాయానికి చేరుకుంటారు. మార్గం మధ్యలో పలు చోట్ల పరిమితమైన జనం స్వాగతం పలికేందుకు అవకాశం కల్పించాలని జిల్లా మంత్రి, అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం రోడ్డుకు ఇరువైపులావున్న జంగిల్ క్లియరెన్స్ చేసేందుకు నిర్ణయించారు. తొలుత మెడికల్ కాలేజీ సముదాయంలో ఏర్పాటుచేసిన కీర్తిశేషులు వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. కళాశాలలో స్కిల్ ల్యాబ్, అటానమీ, బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లను కూడా సందర్శించనున్నారు. అనంతరం ఇక్కడి నుంచి విజయనగరంతోపాటు రాష్ట్రంలోని రాజమండ్రి, మచిలీపట్నం, నంద్యాల, ఏలూరు వైద్య కళాశాలలను కూడా ముఖ్యమంత్రి ఇక్కడి నుంచే ప్రారంభించనున్నారు. ఆ తరువాత లెక్చర్ హాల్‌లో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులతో ముఖాముఖి అవుతారు. జిల్లాకు చెందిన మంత్రితోపాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మాత్రమే సిఎం కార్యక్రమంలోకి అనుమతిస్తారు. లెక్చర్ హాల్‌లో పరిమితమైన సీట్లు ఉండడంతో మిగిలినవారి పక్కన హాల్‌లో కూర్చొనేందుకు అవకాశం కల్పిస్తారు. మీడియాను కూడా ఒక ప్రత్యేక గదిలోకి అనుమతించి అక్కడి నుంచే కవరేజీ చేసుకునే ఏర్పాట్లు చేయనున్నట్టు సమాచారం. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో సిఎం భద్రతను దృష్టిలోవుంచుకుని బహిరంగ సభ లేకుండా ఇండోర్ కార్యక్రమంతో సరిపెడుతున్నట్టుగా చర్చ నడుస్తోంది.

మనో వేదనతో

పిల్లలకు విషమిచ్చి..తానూ తీసుకొని

తల్లిమృతి..పిల్లల పరిస్థితి విషమం

హైమావతి (ఫైల్)

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

తీవ్ర మనోవేదనతో సతమతమవు తున్న ఓ తల్లి.. తన ఇద్దరు పిల్లలకు విషం పట్టి, అనంతరం ఆమె కూడా విషం తాగిన ఘటన విజయనగరంలో రెండు రోజుల క్రితం వెలుగు చూసింది. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా, పిల్లల పరిస్థితి విషమంగా ఉంది. హృదయ విదారకరమైన ఈ ఘటన జిల్లా కేంద్రంలోని కామాక్షినగర్ రెండు రోజుల కిందట చోటు చేసుకోగా, మంగళవారం వెలుగులోకి వచ్చింది.

పోలీసుల కథనం ప్రకారం.. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబరకు చెందిన బి.హైమావతి (29)కు, సికింద్రాబాద్‌కు చెందిన వి.కుమార్‌తో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. కుమార్ ప్రస్తుతం సికింద్రాబాద్‌లో ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. హైమావతి విజయనగరం కలెక్టరేట్ రెవెన్యూ విభాగంలో కార్యాలయ సబార్డినేటుగా చిరుద్యోగం చేస్తుంది. వీరికి మూడేళ్ల పాప లతిక్ష, ఏడాదిన్నర బాబు ఉన్నారు. హైమావతి తండ్రి కృష్ణ గిరిజన ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేసి విధి నిర్వహణలో చనిపోయారు. కృష్ణకు లలిత, హైమావతి, సుమ ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. అందులో హైమావతి రెండో సంతానం. తండ్రి చనిపోవడంతో కారుణ్య నియామకం కింద హైమావతికి ఉద్యోగం ఇచ్చారు. భర్త ఉద్యోగం వల్ల దూరంగా ఉండటం, తాను నిరంతరం కార్యాలయంలో పనిచేస్తుండటం, పిల్లల ఆలనా, పాలనాకు దూరమవుతున్నారనే మనోవేదన ఆమెను కలచివేసింది. ఈనెల 10న ఉదయం 9గంటల సమయంలో గడ్డి మందును పిల్లలకు పట్టి.. ఆ తర్వాత ఆమె కూడా తాగేసింది. అపస్మారక స్థితిలో పడి ఉన్న వీరిని హైమావతి సోదరి సుమ గమనించి వెంటనే 108కు సమాచారం ఇచ్చి తొలుత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అందించేందుకు విశాఖ కెజిహెచ్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. అయితే సమయం లేదని నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ప్రైవేటు ఆసుపత్రి వైద్యుల పరిశీలించి పిల్లల పరిస్థితి బాగోలేదని వెంటనే విశాఖపట్నం తరలించాలని సూచించడంతో పిల్లల్ని విశాఖ తరలించారు. చికిత్స పొందుతూ హైమావతి చనిపోగా, పిల్లల పరిస్థితి విషమంగా ఉంది. మృతురాలి తల్లి బి.సింహాచలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఒకటో పట్టణ ఎస్‌ఐ మురళి తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్నజెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు

వసతి గృహాల ఆధునీకరణకు జెడ్‌పి నిధులు

జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం

ఉమ్మడి జిల్లాల్లోనున్న సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ తదితర వసతి గృహాలలోనున్న వంట గదులు, వంట పాత్రలు విద్యార్థుల భోజనానికి అవసరమైన సౌకర్యాలు, సామగ్రిని మార్చడానికి జిల్లా పరిషత్ నుంచి నిధులను సమకూర్చనున్నట్లు జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో 3,5,6 స్టాండింగ్ కమిటీ సమావేశాలు చైర్మన్ ఆధ్వర్యంలో జరిగాయి. వసతి గహాల సామాగ్రి బాగా పాడై పోయిందని, పెరిగిన విద్యార్థుల సంఖ్యకు ప్రస్తుతం ఉన్న సామగ్రి సరిపోవడం లేదని సోషల్ వెల్ఫేర్ డిడి చైర్మన్ దృష్టికి తెచ్చారు. చైర్మన్ స్పందిస్తూ రెండు జిల్లాల్లో నున్న అన్ని వసతి గృహాలకు, మహిళా ప్రాంగణానికి, మూగ చెవిటి పిల్లల పాఠశాలకు, అవసరమైన సామాగ్రి కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని, జెడ్‌పి నిధుల నుండి లేదా సిఎస్‌ఆర్ కింద కొత్త సామాగ్రి కొనుగోలుకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ లో అధికారులు, జెడ్‌పిటిసిలను సభ్యులుగా పర్చేజ్ కమిటీ ను ఏర్పాటు చేసి ధరలను, నాణ్యతను తనిఖీ చేయాలనీ జెడ్‌పి సిఇఒకు సూచించారు.

వ్యవసాయ శాఖ చర్చ లో భాగంగా ఎరువుల లభ్యత పై వేపాడ జెడ్‌పిటిసి మాట్లాడుతూ ఆర్‌బికెలో డిఎపి లేదని తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ అన్ని కాంప్లెక్స్ ఎరువులు ఆర్‌బికె ల్లో అందుబాటులో ఉంచాలని, ధరల నియంత్రణకు టాస్క్ ఫోర్సు కమిటీ లను వేసి నిఘా పెట్టాలని వ్యవసాయ శాఖ జెడికి సూచించారు. ఎరువులన్ని ఆర్‌బికెలోని కియోస్కో ద్వారానే పంపిణీ చేయాలని, అప్పుడు మాత్రమే ప్రభుత్వ సబ్సిడీ వస్తుందని అన్నారు.

ఐసిడిఎస్‌పై జరిగిన చర్చలో చైర్మన్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉండిపోయిన అంగన్‌వాడీ భవనాల వివరాలను అందజేస్తే వాటి నిర్మాణాలకు జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. త్వరగా భవనాలను పూర్తి చేసి ప్రారంభించాలని తెలిపారు. సమావేశంలో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్ బాబు, జెడ్‌పి సిఇఒ రాజ్ కుమార్ , స్థాయి సంఘాల అధ్యక్షులు బాపు నాయుడు, శాంతికుమారి, సింహాచలం, జెడ్‌పిటిసిలు, రెండు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్ 1 విజేత మనోహర్‌కు సన్మానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గ్రూప్ 1 లో విజయం సాధించి ఆర్‌టిఒగా ఎంపికైన గోపిశెట్టి మనోహర్‌ను నగరంలోని పలు ఆర్యవైశ్య సంఘాలు సన్మానించాయి. మంగళవారం స్థానిక శ్రీ పంచముఖాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ అమరజీవి ఫౌండేషన్ మరియు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘాల నాయకులు సంయుక్తంగా మనోహర్ ను సన్మానించారు. సందర్భంగా శ్రీ అమరజీవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి విజయాలను సొంతం చేసుకోవాలని, జీవితంలో ఏదైనా సాధించి, మిగిలిన వారికి స్ఫూర్తిని కలిగించాలని అన్నారు. కార్యదర్శి సముద్రాల నాగరాజు, కోశాధికారి డిమ్స్ రాజు మాట్లాడారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీత మనోహర్ మాట్లాడుతూ మొదటిసారి సివిల్స్ రాసి ఇంటర్వ్యూ వరకు వెళ్ళి తిరిగి వచ్చానని, దానికి కుంగిపోకుండా మరింత పట్టుదలతో చదివి నేడు విజయం సాధించానని అన్నారు. మనోహర్ తల్లిదండ్రులు గోపిశెట్టి నాగేశ్వరరావు,మంజుల మరియు బలభద్రుని నానాజీ, కుసుమంచి మహేష్, వెంకట్రావు, జి. నారాయణరావు, వంకాయల దాలయ్య శెట్టి, మాచర్ల చంద్రశేఖర్ గుప్త, జి.ఇందిర తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ పోటీల్లో జిల్లాకు రెండోస్థానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నెల్లూరు జిల్లా కావలిలో 8,9,10 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో విజయనగరం జిల్లాకు ద్వితీయ స్థానం లభించింది. రాష్ట్రంలోని 26 జిల్లాలు పోటీలో పాల్గొన్నాయి. ద్వితీయ స్థానం సాధించిన జిల్లా జట్టును షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి పి.కృష్ణమూర్తి, సభ్యులు ధర్మారావు,ఆనంద్, చలం, ప్రసాద్ అభినందించారు.

నియంతతో పోరాటం చేస్తున్నాం

- అధినేత చంద్రబాబుకు అండగా ఉంటాం..
- నేటి నుంచి నియోజకవర్గాల్లో నిరాహార దీక్షలు
- టిడిపి జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున

ప్రజాశక్తి-విజయనగరం కోట

రాష్ట్రంలో ఒక నియంతపై పోరాటం చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. సైకో జగన్ ను గద్దె దించే వరకూ విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. మెకానిక్ టెంపుల్ వద్ద మంగళవారం టిడిపి ఉమ్మడి జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం కుట్రపూరిత దురుద్దేశంతోనే చంద్రబాబుపై వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని, రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించే విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడు చంద్రబాబని అన్నారు. వైసిపి అరాచకాలను ఎండగడుతుండటం, ప్రజల్లో రోజురోజుకూ టిడిపి ఆదరణ పెరుగుతుండటం వల్లే.. జగన్ ఈ కుట్ర పన్నారని చెప్పారు. అధినేత చంద్రబాబు నాయుడుకు తామంతా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలోనూ తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ విభాగాలతో నిరాహార దీక్షలు చేపట్టనున్నామని వెల్లడించారు. ప్రతీ మండలం నుంచి నాయకులు ఒక్కోరోజు దీక్షలో కూర్చుంటారని చెప్పారు. అధినేతకు అక్రమంగా విధించిన రిమాండ్ పూర్తయ్యే వరకు దీక్షలను కొనసాగిస్తామన్నారు.

రాజకీయ కుట్రతోనే చంద్రబాబు అరెస్ట్

రాజకీయ కుట్రతోనే చంద్రబాబును అరెస్టు చేశారని కిమిడి నాగార్జున, ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు అన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయం బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వీరు మాట్లాడారు. చంద్రబాబుపై కేసులు పెట్టినంత మాత్రాన భయపడతారని అనుకుంటే వారి భ్రమ మాత్రమేనని, మరింత రెట్టించిన ఉత్సాహంతో పని చేసి జగన్‌ను గద్దె దించుతామని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుతో తమ అధినేత చంద్రబాబుకు ఎటువంటి సంబంధమూ లేదని స్పష్టం చేశారు. బంద్‌లో స్వచ్ఛందంగా వ్యాపారులు, విద్యాలయాలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. మద్దతు పలికిన జనసైనికులు, సిపిఐ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కిమిడి నాగార్జున

బొత్సకు పశ్చాత్తాపం వచ్చిందా?

మంత్రి బొత్స సత్యనారాయణ చేస్తున్న వ్యాఖ్యలను నాగార్జున తీవ్రంగా ఖండించారు. టిడిపి నాయకులకు ఇంకా పశ్చాత్తాపం రాలేదని అంటున్న బొత్స.. ఈ మధ్య టివి సీరియళ్లు ఎక్కువగా చూస్తున్నట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. 'వోక్స్ వ్యాగన్ ఉత్తరాంధ్ర నుంచి ఎందుకు వెళ్లిపోయింది. విజయనగరం జిల్లాకు మద్యాన్ని అలవాటు చేసింది మీరు.. మద్యాన్ని ఏరులా పారించి, రేట్లు పెంచి దాని నుంచి లాభాలు సంపాదించారు? సామాన్య కుటుంబాలను నాశనం చేసి డబ్బులు పంచుకున్న మీకు పశ్చాత్తాపం వచ్చిందా?' అని ప్రశ్నించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, కార్యదర్శి బంగారు బాబు మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కర్రోతు నర్సింగ్ రావు, విజ్జపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్, జెసి, ట్రైనీ కలెక్టర్

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో

అలసత్వం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-విజయనగరం

ఓటర్ల జాబితా రూపకల్పన, సవరణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను ఎఇఆర్‌ఒలు స్వయంగా వెళ్లి పరిశీలించాలని, అక్కడ పరిస్థితిని, సమస్యలను వివరిస్తూ నివేదిక సమర్పించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లకుండా తప్పుడు నివేదికలు ఇచ్చినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, ఇతర అంశాలపై పలు మార్గ నిర్దేశకాలు జారీ చేశారు. ఆయా జిల్లాల్లోని ఓటర్ల జాబితా తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ విసి హాలు నుంచి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ప్రత్యేక ఉప కలెక్టర్లు, ఆర్డీవోలు, ఎలక్షన్ సెల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను పాటిస్తూ ఓటర్ల జాబితాను రూపొందించాలని, తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఒకే ఇంటి చిరునామాతో పలు ఓట్లు నమోదు అయిన విషయంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి సరైన పరిష్కారాలు చూపాలని ఆదేశించారు. ఎన్నికలు, ఓటర్ల జాబితా ప్రక్రియకు సంబంధించి విధుల్లో ఎవరు అలసత్వం ప్రదర్శించినా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డిఆర్‌ఒ ఎస్.డి. అనిత, ప్రత్యేక ఉప కలెక్టర్లు దొర, వెంకటేశ్వర్లు, ఆర్‌డిఒలు సూర్యకళ, అప్పారావు, విజయనగరం తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధే ధ్యేయం : కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్



ప్రభుత్వ పథకాలపై ఆరాతీస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని డిప్యూటీస్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 50వ డివిజన్ వైఎస్‌ఆర్ నగర్ ఆటోస్టాండ్ నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కోలగట్ల పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కుశల ప్రశ్నలు వేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయని ప్రజాస్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ మాట్లాడుతూ వైయస్సార్ నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. వైయస్సార్ నగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కోటి 70 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లయా యాదవ్, సహాయ కమిషనర్ ప్రసాదరావు,స్థానిక కార్పొరేటర్ పట్టా ఆదిలక్ష్మి, వైసిపి నాయకులు తోనంగి జగన్నాథరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచించారు. నగర పాలక సంస్థ శానిటరీ విభాగంలో కోడూరు లోకేష్, తుపాకుల వెంకటరావుకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పిస్తూ, సంబంధిత పత్రాలను మంగళవారం ఆయన అందజేశారు. ఇద్దరికీ పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా నియమించినట్లు ఆయన తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఒ శ్రీరామ్మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూముల అక్రమ అమ్మకాలపై దళితుల ఫిర్యాదు

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్

తమ తాత తండ్రులకు ప్రభుత్వం నుండి సంక్రమించిన భూములు నారాయణప్ప విఆర్‌ఒ అడపా గౌరీ శంకర్రావు తమ అనుమతి లేకుండా ఇతరులకు అమ్మకాలు చేశారని పారాది గ్రామానికి చెందిన ఎస్‌సి రైతులు మంగళవారం తహసీల్దార్ డి.రాజేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భుబందర వలస రెవెన్యూ పరిధిలో పారాది గ్రామానికి చెందిన 40 మంది దళితులకు ఒక్కొక్కరికి 70 సెంట్లు చెప్పున ప్రభుత్వం భూ పట్టాలను గొర్లి సీతారాంపురం, దొంగురు వలస గ్రామాలలో మంజూరు చేసింది. ఆ భూములు నారాయణప్ప వలస గ్రామానికి చెందిన రైతులకు కౌలుకు ఇచ్చి జీడీ, మామిడి మొక్కలు వేసినట్లు తెలిపారు. ఇటీవల ఆ భూముల పై పెత్తందారుల కళ్ళు పడడంతో విఆర్‌ఒ అడపా గౌరీ శంకర్రావు వారితో చేరి తమ భూములను నోషనల్ ఖాతాలో చేర్చారని, ఈ విషయం తమకు ఈ మధ్యనే తెలియడంతో విఆర్‌ఒను అడగగా మీరు చెరో ఒక్కొక్కరు రూ.50 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారని ఆరోపించారు. తాము అంగీకరించకపోవడంతో తమ భూములను వారికి విక్రయించారని తెలిపారు. ఫిర్యాదుచేసిన వారిలో రైతులు పైలపిల్లి కృష్ణ, సన్యాసిరావు,ఈశ్వరమ్మ, వసంత, గొంప శ్రీనివాసరావు, ఎన్. తవుడు, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన ఉద్యోగులను అభినందిస్తున్న డైరెక్టర్ శశిభూషణరావు

డాక్టరేట్లకు సన్మానం

ప్రజాశక్తి-విజయనగరం

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో నూతనంగా ఆంధ్రా విశ్వ విద్యాలయంలో డాక్టరేట్ పొందిన ఇద్దరిని యాజమాన్యం సన్మానించింది. ఈనెల 9న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్ర విభాగంలో జి. శ్రీ చందన డాక్టరేట్ డిగ్రీ గవర్నర్ చేతులు మీదుగా అందుకున్నారు. ఈమె గణిత శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ జి.వెంకట రవీంద్రనాథ్ బాబు మార్గదర్శకత్వంలో పిహెచ్‌డి పూర్తి చేశారు. ఎస్.సత్యవతి లైబ్రరీ మరియు ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ డిగ్రీ గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఆమె ప్రొఫెసర్ కె.సోమశేఖర్ మార్గదర్శకత్వంలో పిహెచ్‌డి పూర్తి చేశారు. వీరిద్దరినీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటలక్ష్మి, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

15న జాబ్‌మేళా

ప్రజాశక్తి-విజయనగరం

నగరంలోని సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 15న హెటిరో లాబ్స్ లిమిటెడ్ ఆధ్వర్యాన ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సాయిదేవమణి తెలిపారు. ఎంఎస్‌సి కెమిస్ట్రీ (ఆర్గానిక్/అనలైటికల్), బి ఫార్మసీ అభ్యర్థులు క్యూసీ/క్యూఎ విభాగంలో కెమిస్ట్/ఆఫీసర్ ఉద్యోగాలకు అర్హులని తెలిపారు. బిఎస్‌సి (కెమిస్ట్రీ) వారు ప్రొడక్షన్ విభాగంలో జూనియర్ కెమిస్ట్ ఉద్యోగానికి అర్హులని తెలిపారు. ఐటిఐ (ఫిట్టర్), డిప్లొమా (మెకానికల్) వారు మెయింటెనెన్సు విభాగంలో జూనియర్ టెక్నీషియన్ ఉద్యోగానికి అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల వయసు 26 సంవత్సరాల లోపు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఉదయం 9గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావాలని, ముందుగా 9963069332, 9032772661 నంబర్లలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

బొబ్బిలి: పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండగలమని ఎంపిడిఒ రవి, ఐసిడిఎస్ సిడిపిఒ జె.విజయలక్ష్మి అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రాజెక్టు స్థాయి పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించి చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శన చేశారు. పౌష్టికాహారంతో గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాస్, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు మోహన్, సూపర్ వైజర్లు, పాల్గొన్నారు.

తెర్లాం: మండలంలోని సుందరాడ గ్రామ సచివాలయ పరిధిలో పోషణ మహా కార్యక్రమం ఐసిడిఎస్ పిఒ రాజ్యలక్ష్మి సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అనంతరం ప్రీ స్కూలు రికార్డులు పరిశీలించి సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు.

నగర పంచాయతీలో వార్షిక ఆడిట్

నెల్లిమర్ల: నగర పంచాయతీలో జరుగుతున్న 2022-23 వార్షిక ఆడిట్‌ను మంగళవారం సహాయ ఆడిట్ అధికారి సిహెచ్ ప్రభావతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 17న నగర పంచాయతీ 2022-23వార్షిక ఆడిట్ ప్రారంభమైందని మరి కొన్ని రోజుల్లో ముగుస్తుందని తెలిపారు. తగినంత మంది పూర్తి స్థాయి సిబ్బంది లేకపోవడంతో సంబంధిత ఫైల్స్ చూపడం నెమ్మదిగా సాగుతుందని దాని వల్ల ఆడిట్ ఆలస్యమవుతుందని తెలిపారు. నగర పంచాయతీలో పన్నులు, బకాయిలు ఆశించిన స్థాయిలో వసూళ్లు జరగలేదన్నారు. కాగా సిబ్బంది జీతభత్యాలకు వచ్చిన ఆదాయం సరిపోవడం లేదని వివరించారు. ఆడిట్ ముగిసిన తర్వాత 2 నెలల్లో నివేదిక అందిస్తామన్నారు. ఈ ఆడిట్‌లో సీనియర్ ఆడిట్ అధికారి సిహెచ్ వెంకట సతీష్, ఎం. కిషోర్, ఎం. రమేష్ పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు తీర్మానం

కొత్తవలస: మండల కేంద్రంలో చిరు వ్యాపారుల వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ సమావేశంలో తీర్మానం చేశారు. కొత్తవలస మేజర్ పంచాయతీ సర్వసభ్య సమావేశం సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి అధ్యక్షతన మంగళవారం జరిగింది. చిరు వ్యాపారులు తరచూ రోడ్డుపై వ్యాపారాలు చేయడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతోందని సభ్యులు సమావేశంలో తెలిపారు. కోనేరు గట్టు పైన ఉన్న ఆక్రమణలు తొలగించాలని చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. సభ్యుల ఆరోపణలపై సర్పంచ్ స్పందిస్తూ మనందరం కలిసి చర్యలు చేపట్టడానికి తీర్మానం చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ పెనుగంటి మంగ వేణి, ఇఒఆర్‌డి కర్రి ధర్మారావు, వైస్ ఎంపిపి కర్రి శ్రీను, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయాభివృద్ధికి బేబినాయన హామీ

బొబ్బిలి: పట్టణంలోని ఉన్న శాఖ గ్రంథాలయాన్ని బాగు చేసేందుకు టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి బేబినాయన ముందు కొచ్చారు. లైబ్రరీలో చోరీ జరగడంతో లైబ్రరీను బేబినాయన మంగళవారం సందర్శించి గ్రంథాలయాధికారి స్వర్ణకుమారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీ భవనం వర్షానికి కారకుండా చర్యలు తీసుకుంటామని, పాఠకులకు అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటు చేస్తామని బేబినాయన హామీ ఇచ్చారు. గతంలో టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ సభ్యులు వేపాడ చిరంజీవిరావు, జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరి సందర్శించి సమస్యలు తనకు వివరించారన్నారు. లైబ్రరీలో మౌళిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

'జగనన్నకు చెబుదాం' వాయిదా

బొబ్బిలి: ఈ నెల 13న రాజాం, 15న బొబ్బిలి నియోజకవర్గ కేంద్రాల్లో జరగాల్సిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎడిసి అనిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఎం వైఎస్ జగన్ మోహన రెడ్డి జిల్లా పర్యటన కారణంగా ఈ రెండు కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. జగనన్నకు చెబుదాం మళ్లీ ఎప్పుడు నిర్వహించేదీ తరువాత తెలియజేస్తామన్నారు. అధికారులు, ప్రజలు గమనించాలని కోరారు.

చెరువుల్లో గంబూషియా చేపలు

కొత్తవలస: వియ్యంపేట పిహెచ్‌సి పరిధిలోని దేవాడ, వియ్యంపేట, ముసిరం, వీరభద్రపురం, తుమ్మికాపల్లి, నిమ్మలపాలెం చెరువులలో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఉండడానికి గంబూషియా చేపలు మంగళవారం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్‌హెచ్ ఇఒలు నరసింహారావు, తిరుపతి రావు మాట్లాడుతూ దోమల లార్వాలు వృద్ధి చెందకుండా లార్వాలను గంబూషియా చేపలు ఆహారంగా తీసుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఈశ్వర్రావు, ఏఎన్ఎమ్ లక్ష్మి, జ్యోతి, విజయలక్ష్మి, సత్యవతి, గౌరీ ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

గంట్యాడ: ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ భానుజీరావు అన్నారు. మంగళవారం మండల కార్యాలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వస్తున్నాయని రానున్న వర్షాలు దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి రోగాలు సంభవించకుండా చూడవలసిన బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. అన్ని వీధులను, మురుగు కాలువలను పరిశుభ్రం చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ప్రతిరోజూ పారిశుధ్య పనులను పర్యవేక్షించి బ్లీచింగ్ జల్లి స్ప్రేలు చేయించాలన్నారు. ఈగలు, దోమలు లేకుండా చేయవలసిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ప్రతి నెలకి రెండు మార్లు స్ప్రేలు చేయించాలని ప్రతి ఇంటికి బ్లీచింగ్ జల్లించాలని అన్నారు.

నల్లబెల్లి సచివాలయం పరిశీలన

వేపాడ: మండలంలోని నల్లబెల్లి సచివాలయాన్ని ఎంపిడిఒ బివిజెఎస్ పట్నాయక్ మంగళవారం పరిశీలించారు. సచివాలయ సిబ్బంది రోజువారి నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సన్యాసినాయుడు, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

90 మందికి నేత్ర పరీక్షలు

లక్కవరపుకోట : మండలంలోని కొట్యాడ గ్రామ పంచాయతీలో మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య పరీక్షల్లో 90 మందికి తనిఖీలు నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి గేదెల శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం ద్వారా అనేకమంది అవ్వ తాతలకు ఉచితంగా చికిత్సలు నిర్వహించి కళ్లద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. తనిఖీలు నిర్వహించిన 90 మందిలో 35 మందికి కంటి చికిత్స అవసరమని శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కె బంగారరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ మేనేజర్ అప్పలరాజు, సాయి, ఆప్తాలిక్ ఆఫీసర్ ఎన్ రత్నరాజు, కొట్యాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొట్యాడ దేవి మహేష్, కర్రి దేవుడు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సీజ్

బొబ్బిలి రూరల్: మండలంలోని పెంటలో అక్రమంగా నిల్వ చేసిన 500 కిలోల రేషన్ బియ్యాన్ని బొబ్బిలి, తెర్లాం సిఎస్ డిటిలు ఆర్.సాయికృష్ణ, సత్యనారాయణ సీజ్ చేశారు. పెంట వ్యాపారి ఉప్పాడ కామేశ్వరరావు ఇంటిలో రేషన్ బియ్యం నిల్వ చేసినట్టు సమాచారం రావడంతో మంగళవారం దాడి చేసి బియ్యాన్ని సీజ్ చేసి 6ఎ కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినా, రవాణా చేసినా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో తాపీమేస్త్రీ మృతి

వంగర: ఎం. సీతారాంపురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కె. నారాయణరావు(47) మంగళవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. మండల కేంద్రంలోని చిన్న వీధిలో బెవర అప్పలనాయుడు (చిన్నయ్య) చెందిన ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా ఇంట్లో విద్యుత్ వైరు చేతికి తగిలి షాక్ కొట్టింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య నిర్మల, పిల్లలు, యూన్నీ, తనూజ ఉన్నారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

ప్రజాశక్తి -పూసపాటిరేగ

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని ఎంఇఒ ఎ. రాజ్‌కుమార్, బి. పాపినాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌విఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ఎంఇఒలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు ముఖ్యమేనని తెలిపారు. విద్యార్థులందరూ గెలుపు ఓటమిలతో సంభందం లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో ఆడాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగాలని చెప్పారు. క్రీడలలో రాణించి ఉన్నతస్థాయిలో ఉన్న క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మొదటి రోజు ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్, త్రోబాల్ అంశాలలో జరిగిన క్రీడా పోటీలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు

పూసపాటిరేగ: వాలీబాల్ పోటీలో తలబడుతున్న క్రీడాకారులు

పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలకు స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా పి. లీలాకృష్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శంకరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ రాజేశ్వరి మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలను మంగళవారం ప్రారంభించారు. స్థానిక హెచ్‌ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు మండల స్థాయి టోర్నమెంట్, సెలక్షన్స్ నిర్వహించారు. ప్రధానంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, త్రోబాల్, టెన్నికాయిట్, యోగ, అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారు బొబ్బిలి నియోజకవర్గం స్థాయి ఆటల పోటీల్లో ప్రాతినిత్యం వహిస్తారని పీడీ బంగారునాయుడు తెలిపారు. ఈ పోటీలలో కెజిబివి, సోషల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్, వాడాడ, రేజేరు కోడూరు, బాడంగి పాఠశాలల విద్యార్థులు, పీడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెర్లాం: మండలంలోని పెరుమాలి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి అండర్ 14, అండర్ 17 ఆటలు పోటీలు నిర్వహించారు. తొమ్మిది పాఠశాలల నుండి బాల బాలికలు వివిధ రకాల ఆటల పోటీల్లో పాల్గొని తలబడ్డారు. ఇందులో విజేతలు భవిష్యత్తులో జరగనున్న నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ బి. శ్రీనివాసరావు 200 మంది విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ త్రినాథ రావు, నాయకులు అప్పల నరసింహరాజు, అప్పలరాజు, అంబేద్కర్ ఇండియా మిషన్ కన్వీనర్ పి గురుమూర్తి, 9 పాఠశాలల పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరకముడిదాం: విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యవంతంగా ఉండటానికి క్రీడలు ధోహద పడతాయని వైసిపి నాయకులు తాడ్డి వేణుగోపాలరావు అన్నారు. మంగళవారం మండలస్థాయి అండర్ 14, అండర్ 17 క్రీడా పోటీలను గర్భాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు

తెర్లాం: విజయం సాధించిన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ఎస్ వి రమణరాజు, కోట్ల వెంకటరావు, పప్పల క్రిష్ణమూర్తి, తాడ్డి చంద్ర శేఖర్, ఎంఇఒ ఎం. ప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, గర్భాం మేజర్ పంచాయతీ సర్పంచ్ గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస: మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్పోర్ట్స్ మీట్లో కంటకాపల్లి హైస్కూల్‌కు వాలీబాల్, టెన్నిస్కో ప్రథమ స్థానం వచ్చిందని స్కూల్ పిఇటి అమరావతి తెలిపారు. మంగళవారం దెందేరు హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 17 విభాగంలో దెందేరు హైస్కూల్, వియ్యంపేట హైస్కూల్, ఓపి జిందాల్, కొత్తవలస హైస్కూల్, కంటకాపల్లి హైస్కూల్ నుంచి టీములు పాల్గొన్నాయన్నారు. వీటిలో వాలీబాల్, టెన్నిస్కోలలో కంటకాపల్లి టీం విజయం సాధించిందని తెలిపారు. విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం ఉపాధ్యాయులు అభినందించారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' పై అవగాహన

ప్రజాశక్తి - తెర్లాం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎంపిడిఒ ఎస్.రామకృష్ణ మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 నుంచి నెల రోజుల పాటు అన్ని సచివాలయాల పరిధిలోనూ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో భాగంగా 15 తేదీన వాలంటీర్లు ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తారని, 16 తేదీ నుండి ఎఎన్ఎం, సిహెచ్ఒలు ఆరోగ్యసర్వే పక్కగా నిర్వహించాలని, దానికి పంచాయతీ కార్యదర్శులు నిత్య పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ ఆరోగ్య సురక్షలో భాగంగా ప్రతీ గృహానికి సంబంధించి 9 రకాల ప్రశ్నలతో కూడిన సర్వే చేయాలన్నారు. జ్వరం, ఏమైనా వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులు, గర్భవతులుగా ఉన్నపుడు ఏమైనా సమస్యలు, దృష్టి లోపం, దంత సమస్యలు, రెండు వారములకు మించి దగ్గు, స్పర్శ లేని మచ్చలు, నవజాతి శిశువులు తదితర అంశాలపై సర్వే ఉంటుందన్నారు. అవసరమైన వారికి 14 రకాల మెడికల్ టెస్టులు చేయబడతాయన్నారు. అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జే త్రినాధరావు, ఐసిడిఎస్ పిఒ కె రాజ్యలక్ష్మి, డాక్టర్ మాధవి,

డెంకాడ: మాట్లాడుతున్న ఎంపిపి వెంకటవాసుదేవరావు

పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జామి: ఈ నెల 30 తేదీ నుంచి అక్టోబర్ 25 వరకు మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ సతీష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం సురక్ష శిబిరాల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సంభందించి 16 తేదీ నుంచి వాలంటీర్లు, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు ద్వారా సర్వేలు నిర్వహిస్తారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా గ్రామాల్లో వైద్య శిబిరాలు పెట్టి, ఆరోగ్య తనిఖీలు, మందులు పంపిణీ చేపడతారని అన్నారు. కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డెంకాడ: ఈ నెల 30 నుంచి నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష పై మండల స్థాయి అధికారులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ నెల 15 నుంచి ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలపై సర్వే చేస్తారని ఈ సర్వేన ప్రతి ఒక్కరు వినియోగించుకుని తమ ఇంట్లో ఉన్న ఆరోగ్య సమస్యలను తెలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మి నాయుడు, ఎంపిడిఒ డిడి స్వరూపారాణి, తహశీల్దార్ పి. ఆదిలక్ష్మి, ప్రాథమిక వైద్యాధికారి ఎం లావణ్య ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: స్థానిక వైకెపి కార్యాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎంపిడిఒ పట్నాయక్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, ఎంఎల్ఒలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ధరణి, సిహెచ్ఒ ఆంజనేయులు, వెంకటరావులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

వేపాడ: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తుందని, అవ్వ, తాతలను ఆర్థికంగా ఆదుకోవడమే సీఎం జగన్మోహన్ రెడ్డి ఉద్దేశమని డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం నీలకంఠ రాజపురం గ్రామ సచివాలయంలో 23 మందికి నూతన పింఛన్లు మంజూరు కాగా 16 మంది లబ్ధిదారులకు నగదును అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా పింఛన్లను పంపిణీ చేస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డిని గెలిపించు కుంటేనే సంక్షేమ పథకాలన్నీ అమలు జరుగుతా యని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస ఏఎంసీ చైర్ పర్సన్ మూకల కస్తూరి, నీలకంఠరా జపురం, చినగుడిపాల సర్పంచులు గొటివాడ దేవి, బోజంకి రామునాయుడు, వైసిపి నాయకులు పెదనాయుడు, వెంకటరమణ, కార్యదర్శి అప్పలనాయుడు పాల్గొన్నారు.

కేన్సర్ రోగికి ఆర్థిక సాయం

మెరకముడిదాం: మండలంలోని పులిగుమ్మి గ్రామానికి చెందిన కేన్సర్ రోగి ఆదిలక్ష్మికి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ ఫౌండేషన్ గ్రామ సర్పంచ్ తలచుట్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో రూ.48,800 ఆమె మందుల ఖర్చు నిమిత్తం మంగళవారం అందజేశారు.

చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షులు సువ్వాడ వనజాక్షి డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి మహిళా నేతలు మంగళ వారం మండల కేంద్రంలోని దుర్గాదేవి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించి చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో చంద్రబాబుని ఇరికించి అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ కేసు 2021లో ముగిసిందని ఆ కేసులో చంద్రబాబు పేరు కూడా లేదని వైసిపి ప్రభుత్వం అక్రమంగా ఇరికించి అన్యాయంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా జైల్లో వేశారని ఆరోపించారు. వైసిపి చేస్తున్న అక్రమ పాలనపై టిడిపి పోరాటం చేస్తుంటే ఓర్వలేక అక్రమ కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులు ఒప్పుకోని చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు బైరెడ్డి లీలావతి, మహిళా నేతలు బొంత

నెల్లిమర్ల: నిరసన తెలుపుతున్న తెలుగు మహిళా నాయకులు

ఉమా, కోట్ల సునీత, లెంక హైమావతి, కింతాడ కళావతి, ముడు మంచి లక్ష్మి, నరవ రామలక్ష్మి, పొడుగు కృష్ణ వేణి, కాళ్ళ సత్యవతి, చందక గౌరి తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని పలు గ్రామాల్లో శివాలయాలు, రామాలయాల వద్ద మంగళవారం టిడిపి మహిళా నాయకులు చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపికి చెందిన మహిళా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి- గంట్యాడ

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి న్యాయబద్ధంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కె.నాగమణి అన్నారు. మండలంలోని నరవలో మంగళవారం జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. చట్టాలపై అవగాహన కలిగినప్పుడే సమాజంలో సమస్యల వలయంలో చిక్కుకోకుండా కష్టాలు లేకుండా ఉండవచ్చునని అన్నారు. వృద్ధులు పడే

మాట్లాడుతున్న సివిల్ జడ్జి నాగమణి

ఇబ్బందులను వాటిని పరిష్కరించే మార్గాలను వివరించారు. వృద్ధులకు, పిల్లలకు, మహిళలకు న్యాయ సేవ అధికారి సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవలను, లోక్ అదాలతో సేవలు గురించి వివరించారు. మహిళలు, ఆడపిల్లలు సంరక్షణకు సంబంధించిన చట్టాలను వివరించారు. దీని వల్ల సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణ కుమార్, ఎంపిడిఒ వి బానుజీరావు, నందాం సర్పంచ్ బి.సత్యనారాయణ, ఎఎస్ఐ పి రాంబాబు, కోర్టు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డి-పట్టా భూములు సర్వే చేయండి

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని వీలుపర్తి రెవెన్యూ పరిధిలోగల డి పట్టా భూముల సర్వే చేయడానికి వచ్చిన సిబ్బంది తెచ్చిన జాబితాలో కొంత మంది రైతులు పేర్లే ఉన్నాయని చాలా మంది రైతులు పేర్లు లేవని రైతులు మంగళవారం వాపోయారు. ఆ భూములకు సంబంధించిన పట్టాదారుల పేర్లు జాబితాలో లేవని రెవెన్యూ రికార్డు ప్రకారం సర్వే నెంబరు 2,3,4,5,6లలో 48 ఎకరాల భూమిని 36 మంది రైతులకు ఇచ్చారన్నారు. 42 ఎకరాల భూములకు సంబంధించిన లబ్ధిదారుల పేర్లు పరిశీలనకు రాలేదని ఈ జాబితా పూర్తిగా అవాస్తవమని రైతులు మండిపడ్డారు. పట్టా, సాగులో ఉన్న రైతులు పేర్లు జాబితాలో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. తూర్పుగోదావరి జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడైన బోసు రాజుకు తమ భూములను కౌలకు ఇవ్వడం వాస్తవమేనని అయితే కౌలు షరతులు ముగియడంతో తమ భూమి తామే సాగు

తమ వద్ద ఉన్న రికార్డులను చూపిస్తున్న రైతులు

చేసుకుంటున్నామని రైతులు చెబుతున్నారు. వాస్తవాలు బయటకు రావాలంటే జిల్లా సర్వేయర్, మండల సర్వేయర్ సంయుక్తంగా సర్వే చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దీంతో సర్వేకు వచ్చిన విఆర్ఒ మిరియాల వెంకటరావు, విఆర్ఎ రాము, సచివాలయం సర్వేయర్‌కు రైతులు గోకాడ అచ్చంనాయుడు, భూషణం, జామి అప్పలనాయుడు, సేనాపతి సత్యం, ఏడవక అప్పలనాయుడు మొరపెట్టుకున్నారు.

IN THE HON'BLE COURT OF VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.169/2022 in O.S. 96/2022
Between:
Sri Ujjuru Maheswara Rao and another ...Petitioners/Plaintiffs
And:
Dhangeti Nagesh and 8 others ...Respondents/Defendants
NOTICE
To,
R-3 : Tankala Suresh Kumar, S/o. Late Satyanarayana, Hindu, aged about 44 years, R/at Rajula Veedhi, Makkuva Village & Post, Makkuva Mandal, Vizianagaram District.
R-5 : Tankala Mohini Devi, Do. Late Satyanarayana, Hindu, aged about 40 years, Rest-do-
The petitioners/plaintiffs herein have filed the present suit against Respondents/defendants No.1 to 9 and along with the suit the petitioners/plaintiffs also filed I.A.169/2022 and at present the above said Hon'ble Court was pleased to order notice by way of publication to the above said Respondents/defendants i.e. Respondents No.3 & 5 in the above said I.A.169/2022 by way of substitute of service and the I.A. stands posted to **06-10-2023** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **06-10-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
R.K. MISRO, Advocate
Visakhapatnam

IN THE HON'BLE COURT OF VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S. 96/2022
Between :
Sri Ujjuru Maheswara Rao and another ...Plaintiffs
And:
Dhangeti Nagesh and 8 others ...Defendants
SUMMONS
To,
D-3 : Tankala Suresh Kumar, S/o. Late Satyanarayana, Hindu, aged about 44 years, R/at Rajula Veedhi, Makkuva Village & Post, Makkuva Mandal, Vizianagaram District.
D-5 : Tankala Mohini Devi, Do. Late Satyanarayana, Hindu, aged about 40 years, Rest-do-
The plaintiffs No.1 & 2 herein have filed the present suit against defendants No.1 to 9 and at present the above said Hon'ble Court was pleased to order notice by way of publication to the above said defendants i.e. Defendant No.3 & 5 by way of substitute of service and the suit stands posted to **06-10-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **06-10-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
R.K. MISRO, Advocate
Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P.279/2022
Between:
Sammetla Ammaji & others ...Petitioners
And:
Pediredla Ganesh & 2 others ...Respondents
NOTICE
To,
R-1: Pediredla Ganesh, S/o. Appa Rao, Hindu, aged 26 years, R/at Chintaladimma Village, Baligattam Post, Kothavalasa Mandal, Vizianagaram District.
Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **08-11-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **08-11-2023** at **10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
B. RAMA GOPALA RAJU, CH. GEETHA, Advocates
Narsipatnam, Anakapalli District.

In the Court of the 1st Addl. District Judge : Nellore
I.A.No. 499 / 2023
O.S.No. 62 / 2018
1. **Yadala Venkata Tejaswini Ramana,**
2. **Yadala Gaganacharinya Sriramana,**
Represented by next friend, mother natural Guardian Smt. **Yadala Sri Madhuri @ Madhuri Devi.** ... Petitioners/Plaintiffs
Vs
1. **Yadala Ramanaiah** and 8 others ... Respondents / Defendants
9. **Petla Niharika** ... (Proposed 9th Defendant)
Notice
To,
R9. Petla Niharika, D/o **Gowry Surya Prakasa Rao Petla,** D.No. 1/1-1, Davala Veedhi, Bobbili Town - 535558 (Post), Bobbili Mandal, Vijayanagaram District.
పై నెంబరు కేసులో పిటిషనర్లు / వాదులు టెంపరరీ ఇంజంక్షన్ కోరుతూ పైన తెలిపిన కోర్టులో I.A.No. 499/2023 మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే11-10-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
టి. విజయ భాస్కర్ రెడ్డి
పిటిషనర్లు / వాదుల తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the 1st Addl. District Judge : Nellore
I.A.No. 500 / 2023
O.S.No. 62 / 2018
1. **Yadala Venkata Tejaswini Ramana**
2. **Yadala Gaganacharinya Sriramana,**
Represented by next friend, mother natural Guardian Smt. **Yadala Sri Madhuri @ Madhuri Devi.** ... Petitioners/Plaintiffs
Vs
1. **Yadala Ramanaiah** and 7 others ... Respondents / Defendants
8. **Petla Niharika** ... (Proposed 9th Defendant)
Notice
To,
R8. Petla Niharika, D/o **Gowry Surya Prakasa Rao Petla,** D.No. 1/1-1, Davala Veedhi, Bobbili Town - 535558 (Post), Bobbili Mandal, Vijayanagaram District.
పై నెంబరు కేసులో పిటిషనర్లు / వాదులు మిమ్ములను ప్రపోజ్డ్ పార్టీగా 9వ ప్రతివాదిగా చేర్చమని కోరుతూ పైన తెలిపిన కోర్టులో I.A.No.500/2023 మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే11-10-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
టి. విజయ భాస్కర్ రెడ్డి
పిటిషనర్లు / వాదుల తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ విజయనగరం సీనియరు సివిలు జడ్జివారి కోర్టులో
OS 181/2017
Between:
Manchina Appannadora ....Plaintiff
And:
Manchina Kotibabu & Others .....Defendants
NOTICE
D11: Maicharla Gowri, W/o Poliraju, Polamarasetty Street, Srungavarapukota Vill, Vizianagaram Dist.
ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలో వాది మీకు పై కోర్టునుండి అనేకసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకోనందున పై దావా మీ నోటీసు నిమిత్తం తే 26-9-2023దికి వాయిదా ఉన్నది. సదరు దావాలో మీకు ఎట్టి ఆక్షేపణలు ఉన్న యెడల **తే 26-9-2023ది ఉదయం 10-30గంటలకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.
J.Bheemsena Rao
Advocate for Petitioner
Viziangaram
Cell: 9441053628

మహారాజశ్రీ విజయనగరం సీనియరు సివిలు జడ్జివారి కోర్టులో
SOP 10/2023
Between:
1) Boni Pydi Bhaskara Lakshmi
2) Boni Siva Satyanarayana
3) Boni Ravinagh
4) Boni Bhavani
5) Chereddy Lalitha
All are resident of contonment Kusuma Gajapathi Nagar, Vizianagaram ....Petitioners
And:
Nil .....Respondents
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా బోను గణపతిరావు గారికి పిటిషనర్లు వారసులై వారసత్వపు సర్టిఫికేట్ ఇప్పించమని కోరుచూ పై పిటిషను దాఖలు చేసినందున సదరు పిటిషనులో ఏవరికైనా ఎట్టి ఆక్షేపణలు ఉన్న యెడల **తే 20-9-2023ది ఉదయం 10-30గంటలకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడును.
J.Bheemsena Rao
Advocate for Petitioner
Viziangaram
Cell: 9441053628

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
E.P. 02/2022 :: O.S. 707/2014
(NOTICE UNDER ORDER 21 RULE 54 C.P.C.)
Between
Bontalakoti Purna Chandra Rao .... Decree Holder
And:
1) Damodara Ramesh
2) Damodara Ammaji ....Judgment Debtors
To,
1) Damodara Ramesh, S/o Appala Naidu Door No. 12-84, Munasabu Veedhi, Srungavarapukota Village and Mandal Vizianagaram District
2) Damodara Ammaji, W/o Ramesh, Door No. 12-84, Munasabu Veedhi, Srungavarapukota Village and Mandal Vizianagaram District
Whereas the above named Decree Holder-Plaintiff has instituted the E.P. 20/2022 against you for Recovery of E.P. amount. You are hereby summoned to appear in this Court in person or by a pleader, duly instructed and able to answer all material questions relating to the E.P. who shall be able to answer all such questions on the **18th Day of SEPTEMBER, 2023, at 10-30 A.M.** to answer the claim.
By Order of the Honourable Court
I. RAMESH,
ADVOCATE
K.L. Puram,
VIZIANAGARAM
Cell: 94407 38240